క్లుప్తంగా

గోదాదేవికి మంగళహారతులు



పూజలో పాల్గొన్న మహిళలు

నకిరేకల్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చందుపట్ల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవికి మహిళలు సామూహిక పూజలు నిర్వహించారు. మంగళహారతులు పట్టారు.

మనుధర్మశాస్త్ర ప్రతులు దహనం



చిట్యాల : మనుధర్మశాస్త్ర ప్రతులను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

చిట్యాల: కేవీపీఎస్ ఆధ్వర్యంలో చిట్యాలలో సోమవారం మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో కులమతాల అంతరాలను పారదోలాలన్నారు. గుడిసె లక్ష్మీనారాయణ, ఏళ్ళ మారయ్య, సిలివేరు యాదయ్య, బోడ శ్రీను గంగారపు గణేష్, జిట్ట లింగయ్య, స్వామి, భిక్షం, శంకర్, నరేష్, నర్సింహ, వెంకన్న పాల్గొన్నారు.

నకిరేకల్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో సోమవారం మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ, వంటెపాక వెంకటేశ్వర్లు, ఏర్పుల తాజేశ్వర్, నాగార్జున, సైదులు, మధు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిర అక్షింతల ఊరేగింపు



కట్టంగూర్ : తలంబ్రాలను పంపిణీ చేస్తున్న ఆలయ చైర్మన్ నాగరాజు

నకిరేకల్ : అయోధ్య నుంచి తీసుకువచ్చిన శ్రీరాముడి అక్షింతలను భగవద్గీత ప్రచార మండలి ఆధ్వర్యంలో సోమవారం నకిరేకల్ పట్టణంలోని వీధుల్లో ఊరేగించారు. స్వామివారి అంక్షితలకు మహిళలు నిండు బిందెలతో నీళ్లు ఆరబోసి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక మార్కెట్ రోడ్డులోని శ్రీ హనుమాన్ ఆలయంలో పూజలు చేసి భద్రపరిచారు. ఈ అక్షింతలను జనవరి 1 నుంచి 15వ తేదీ వరకు భక్తులు ఇంటింటికీ వచ్చి అందిస్తారని ప్రచార మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ పైళ్ల శశిధర్‌రెడ్డి, ధర్మజాగరణ సమితి ప్రతినిధి బ్రహ్మదేవర రవిశంకర్, గోలి రాజశేఖర్, అమరేందర్, పందాల వసంత సైదులు, మిర్యాల గణేష్ మాధవి, భూపతి యశోద, వడ్లకొండ పారిజాత, బుడుగ పద్మ, యల్మకంటి మానస, మంజుల తదితరులు పాల్గొన్నారు.

తలంబ్రాల పంపిణీ

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ శివ చెన్నకేశవ ఆలయంలో సోమవారం అయోధ్య రామమందిర తలంబ్రాలను ఆలయ చైర్మన్ చెవుగోని నాగరాజు మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజవాడ సరోజనసైదులు, తండు అంజయ్య, గుడిపాటి రవి, పెద్ది సుక్కయ్య, కర్నాటి రామన్న, పబ్బు వెంకన్న, కొమ్ము కోటి, వెంకటేశ్, కుమార్, సున్నపు యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో అయ్యప్ప పడిపూజ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాని, అరుణ, సాయి, రోహిత్, రాజు, రాములమ్మ, గురు స్వాములు శ్యామ్, కలిశాన్ అశోక్, కొండల్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

శ్రీ లక్ష్మినగర్ కాలనీలో..

నల్లగొండ పట్టణంలోని శ్రీ లక్ష్మినగర్‌లో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వాములు మేడం విశ్వప్రసాద్, వెంకటేశ్వర్లు గుప్తా, నాగార్జున, రవికాంత్, దేవేందర్, రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓరుగంటి యాదయ్య, ధనమ్మ, వెంకటేశ్వర్లు, శ్వేత, నైతిక్ రామ్, గణేష్, రాజకుమారి, మున్విత్ రామ్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న గురు స్వాములు, భక్తులు

శాంతి, ప్రేమకు ప్రతీక.. క్రిస్మస్

- ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, వీరేశం

రామగిరి(నల్లగొండ): శాంతి, ప్రేమకు ప్రతీక.. క్రిస్మస్ పర్వదినమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో గల సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, సీబీసీ చర్చిలో సోమవారం జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు మంత్రి కోమటిరెడ్డి.. ఇన్‌చార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి హాజరై మాట్లాడారు. ఏసు ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ రాజ్యంలో సర్వమతాలకు సమాన గౌరవం, గుర్తింపు ఉంటుందన్నారు. ప్రార్థనల అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చి పునరుద్ధరణలో ఉన్న సమస్యలను కలెక్టర్‌తో చర్చించి పరిష్కరిస్తానన్నారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ ఇన్నోవేటివ్ స్కూల్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రేమ్‌కుమార్, సతీష్ చంద్రదాస్, చర్చి ప్రతినిధులు విలియమ్స్, సీఎస్.క్రిస్టఫర్, ఆషాలుమ్, ఆనంద్ ప్రసాద్, సిస్టర్ శాంతామేరీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని చర్చిల్లో..

క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చి, సీబీసీ చర్చి, మరియామాత, కావనెంట్, జెరూసలెం, హౌజ్ ఆఫ్ ప్రేయర్, సీఎస్ఐ, షాలోం చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. క్రైస్తవులు భారీ సంఖ్యలో హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు.

మంత్రి క్యాంపు కార్యాలయంలో..

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ క్రిస్టియన్ కమ్యూనిటీ నాయకురాలు ప్రీతి ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రికి మెమొంటో, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : క్రిస్మస్ వేడుకలను నకిరేకల్ మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆయా చర్చిలతోపాటు మండలంలోని గోరెంకలపల్లిలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దైద రవీందర్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్యలు వేర్వేరుగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

కేతేపల్లి: క్రిస్మస్ వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కేతేపల్లి మండలంలోని ఇనుపాముల, భీమారం, కేతేపల్లి, రాయపురం, చెర్కుపల్లి గ్రామాల్లో ఉన్న చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు ప్రార్థనలు కొనసాగాయి. కేతేపల్లి, రాయపురం, భీమారం చర్చిల్లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో కేతేపల్లి చర్చి మత గురువు మాదాను ప్రాంచీసు, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు పసల శౌరయ్య, కేతేపల్లి సర్పంచ్ జటంగి ముత్తమ్మ, ఇనుపాముల ఎంపీటీసీ బొజ్జ సుందర్, వెంకటనర్సయ్య యాదవ్, కె.శ్రీనివాస్‌యాదవ్, గుత్త మాధవరెడ్డి, బడుగుల నరేందర్, బీరం జాన్‌రెడ్డి, ఎం.కర్ణాకర్ రెడ్డి, మట్టి సాల్మన్, ఎ.నాగయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : మండల వ్యాప్తంగా క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నార్కట్‌పల్లిలోని జయరాజ్ ఫాదర్ చర్చిలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, మట్టిపల్లి శ్రీను, భారత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్‌కె సమద్, రాంబాబు, మహేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: పట్టణంలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కవనెంట్ చర్చిలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. మౌంట్ సీయోను చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షుడు పోకల అశోక్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, మౌంట్ సీయోను చర్చి ట్రస్ట్ ప్రతినిధి రేసల్ సేతు, కవనెంట్ చర్చి ఫాదర్ సామేల్, రాజు, శ్రీను, సాంబయ్య, తిరుపతి పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని పలు గ్రామాల చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను సోమవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, పాస్టర్ బాబురావు, భిక్షంరాజు, భాస్కర్, చెరుకు శ్రీనివాస్, తోటకూరి చంద్రయ్య, జోసఫ్, గణేష్, సురేష్, మేడి చిన్నబాబు, యాదయ్య పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రేయర్ పవర్ చర్చిలో పాస్టర్ సీమోను అధ్యక్షతన జరిగిన వేడుకల్లో ఎస్ఐ సతీష్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కందాళ సమరంరెడ్డి, కూరం లింగయ్య, కడారి అంజయ్య, బంటు బీరప్ప పాల్గొన్నారు.

మునుగోడు: క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మునుగోడులోని ఏసునామకరణ చర్చిలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఫాదర్ ధేన్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల వ్యాప్తంగా సోమవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



నల్లగొండలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



మునుగోడు : ఏసునామకరణ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నల్లగొండలోని సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ సందేశం అందిస్తున్న ఫాదర్



శాలిగౌరారం : కేక్ కట్ చేస్తున్న ఎస్ఐ సతీష్



కనగల్ మండల కేంద్రంలో..



నల్లగొండలోని న్యూజెరూసలెం చర్చిలో కేక్‌కట్ చేస్తున్న పాస్టర్ జాన్‌శాస్త్రి



కేతేపల్లి: బాలఏసు జనన పశువుల పాక వద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండలోని హౌజ్‌ఆఫ్ ప్రేయర్ చర్చిలో..



మరియరాణి చర్చిలో క్రిస్మస్ సందేశాన్ని అందిస్తున్న కార్డినల్ బిషప్ పూల అంథోని



మర్రిగూడ: కమ్మగూడ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



షాలోం చర్చిలో కేక్ కట్ చేస్తున్న బిషప్ సుధీర్



చిట్యాల : కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి



నకిరేకల్: గోరెంకలపల్లి చర్చిలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



కట్టంగూర్ : ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



నల్లగొండ కావనెంట్ చర్చిలో..



షాలోమ్ చర్చిలో దుస్తులు అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు



నార్కట్‌పల్లి : చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



మోహన్‌బాబును పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ: పట్టణంలోని ఒకటో వార్డు పానగల్‌కు చెందిన కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి, ఆమె భర్త మోహన్‌బాబు సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, వార్డు కౌన్సిలర్లు మారగోని నవీన్‌కుమార్‌గౌడ్, సమద్, జహంగీర్, భాస్కర్, వేణుగోపాల్ రెడ్డి, పున్న గణేశ్, బాబా పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డికి వినతి



వినతి పత్రం అందజేస్తున్న హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది

నల్లగొండ: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సోమవారం హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తుల నరసింహ, బోనగిరి బ్రహ్మచారి, పూదరి మదార్, సంతోష్‌కుమార్, బండెల భిక్షం, దామెర నరసింహ, ఫయాజుద్దీన్, శోభారాణి, కత్తుల సుమలత, కత్తుల అలివేలు, మేడిగ సుమలత, మేడిగ నాగరాజు, మునుగోటి సురేష్‌లు ఉన్నారు.

మంత్రిని కలిసిన యూటీఎఫ్ నేతలు

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సోమవారం యూటీఎఫ్ నాయకులు నల్లగొండలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాల్ల వెంకటేశం, సభ్యుడు నలపరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చర్చి ప్రారంభం

కేతేపల్లి: ఏసు క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని భీమారం గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. నిజదేవుడు ఏసుక్రీస్తు మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బ్రదర్ థామాసయ్య, ఫాస్టర్ వినయ్‌సాగర్, బడుగుల నరేందర్, కె.శ్రీనివాస్‌యాదవ్, బడుగుల మురళయ్య గుత్తా మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శేఖర్‌రెడ్డికి పరామర్శ

మాడుగులపల్లి : సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ కట్టా శేఖర్‌రెడ్డి మాతృమూర్తి జానమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం సీపీఐ నాయకులు మర్రిగూడెంలో శేఖర్‌రెడ్డిని పరామర్శించారు. జానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్‌రావు, కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మల్లేపల్లి ఆదిరెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి పుల్లెంల అబ్రహం పరామర్శించిన వారిలో ఉన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి



నల్లగొండ టూటౌన్: వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్: భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని సోమవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, పోతెపాక లింగస్వామి, దర్శనం వేణు, భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

చిట్యాల: మున్సిపాలిటీ కేంద్రంతోపాటు చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనెపల్లి గ్రామాల్లో సోమవారం భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు పాల రవివర్మ, సుంచు శ్రీను, మంద వంశీ, పాల శివ, మేడి దశరథ, బూత్ కమిటీ అధ్యక్షులు నార్సింగ్ వెంకటేశం, గరిషే లింగస్వామి, నాయకులు గరిషే ఎల్లయ్య, పాని వాసుదేవ్, నీల నర్సింహ, బుస్సు నర్సింహ, సాయికిరణ్, బుంగ రాజేందర్, ఆవుల స్వామి, రఘు, ఆవుల సురేష్ పాల్గొన్నారు.



చిట్యాల: గుండ్రాంపల్లిలో..

కేతేపల్లి: భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలను కేతేపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, టి.నర్సింహాచారి, చెరుకు రోషయ్య, సమ్మెట విజయలక్ష్మి, సీహెచ్.జానయ్య తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లి : పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

బెల్టు దుకాణాలను మూసివేయించాలి

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: నియోజకవర్గంలోని బెల్టు దుకాణాలు పూర్తిగా మూసివేయించాలి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోలీసులకు సూచించారు. సోమవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎక్సైజ్, సివిల్ సీఐ, ఎస్ఐలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఎంతటివారైనా సరే బెల్టు దుకాణం కొనసాగిస్తే వెంటనే కేసు నమోదు చేయాలని అన్నారు.

గ్రామాభివృద్ధికి కమిటీలు

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీలు ఏర్పాటుచేసి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల చివరి నాటికి కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహంగా పనిచేసే 10 మందిని కమిటీగా ఏర్పాటు చేస్తామన్నారు. అందులో నలుగురు మహిళలకు అవకాశం కల్పించి ఆ కమిటీ సభ్యుల సూచనల ప్రకారం అవసరమైన అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడతానని, ఏ ఒక్కరిపై కక్ష సాధింపు చర్యలు ఉండవన్నారు.

బెల్టు దుకాణాలను నడవనివ్వ..

గ్రామాల్లో విచ్చలవిడిగా ఉన్న బెల్టు దుకాణాల వల్ల అనేక మంది అనారోగ్యాలకు గురికావడంతోపాటు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, తన ఎమ్మెల్యే పదవి పోయినా సరే బెల్టు దుకాణాలను మాత్రం నడవనివ్వనని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో బెల్టు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేయాలని కోరారు. ప్రస్తుతం బెల్టు దుకాణాలు నడుపుతున్న వారికి అదే జీవనోపాధి అయితే వారికి తన సొంత డబ్బులు ఇచ్చి అయినా పోషిస్తానన్నారు. డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన రవిముదిరాజ్, వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, జాల వెంకన్న యాదవ్, కోఆప్షన్ సభ్యుడు ఎం.డీ రఫీక్, పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, పాల్వాయి జితేందర్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, సాగర్ల లింగస్వామి, అన్వర్, పందుల భాస్కర్, తాటికొండ సైదులు, చెన్నారెడ్డి, అనంత లింగస్వామి, బీసం విజయ్, జంగిలి నాగరాజు పాల్గొన్నారు.



మునుగోడు: ఎక్సైజ్, సివిల్ పోలీసులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

అభివృద్ధి పనులపై సమీక్ష

చండూరు: ప్రభుత్వం మారడంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఆగిపోతాయని కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికే ప్రారంభమైన పనులు ఆపే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. చండూరు మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులపై స్థానిక ఆర్‌అండ్‌బీ భవనంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు చెప్పలేకపోయారు. దీంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో మరోమారు రివ్యూ ఉంటుందని పూర్తిస్థాయి సమాచారంతో అధికారులు సమావేశానికి హాజరు కావాలని సూచించారు. మున్సిపాలిటీలో భూసేకరణకు నిధుల మంజూరు కాకుండానే, భూసేకరణ చేయకుండా రోడ్డు విస్తరణ పనులు ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు. అగ్రిమెంట్ లోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎవరికీ కమీషన్లు ఇవ్వాల్సిన అవసరం లేదని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అన్నారు. ఎన్నికలకు ముందు హడావిడిగా నిర్మించిన సీసీ రోడ్లలో నాణ్యత లోపించిందని, వాటి నాణ్యత పరిశీలించిన తర్వాతే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపాలిటీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. రాబోయే 25 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్లు, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ డీఈ, ఏఈ, నాయకులు కోడి గిరిబాబు, పల్లె వెంకన్న, సుజావుద్దీన్, ఇరిగి రాజు పాల్గొన్నారు.